

జీవించేందుకే మనిషి తినాలి
సమాజ సంక్షేమానికి జీవించాలి
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 2 | సంచిక : 108 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 23-12-2023 | పేజీలు : 4

# 'భారత్‌ను చైనాతో పోల్చొద్దు..!'

### మోదీ కీలక వ్యాఖ్యలు

**దిల్లీ, డిసెంబర్ 22 :** ఆర్థిక వృద్ధి విషయంలో భారత్ ను పదేపదే చైనాతో పోల్చడాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వ్యతిరేకించారు. ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని ప్రస్తావించారు. మన పొరుగున ఉన్న చైనా ప్రజాస్వామ్య దేశం కాదని, అక్కడ నియంతృత్వ పాలన ఉందని విమర్శించారు. ఈ సందర్భంగా దేశంలో నిరుద్యోగం, అవినీతి, పాలనాపరమైన అడ్డంకులు, నైపుణ్యాల అంతరం ఉందంటూ వ్యక్తమవుతున్న ఆందోళనలను కూడా ప్రధాని తోసిపుచ్చారు. "ఆర్థిక వృద్ధి గురించి మాట్లాడేటప్పుడు భారత్‌ను చైనాతో పోల్చడం సరికాదు. దిల్లీని ఇతర ప్రజాస్వామ్య దేశాలతో పోలిస్తే మరింత సముచితంగా ఉంటుంది. ఎందుకంటే మా పొరుగు దేశంలో ప్రజాస్వామ్య పాలన లేదు" అని మోదీ వ్యాఖ్యానించారు. ఇక, అవినీతి, నిరుద్యోగం వంటి సవాళ్లే ఉంటే.. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ గుర్తింపు సాధించేది కాదన్నారు. "ప్రపంచ స్థాయి కంపెనీల్లో భారత సంతతి వ్యక్తులు సీఈవో హోదాల్లో ఉన్నారు. భారత్‌లో నైపుణ్యాల అంతరం లేదని చెప్పేందుకు ఇదే సరైన ఉదాహరణ" అని మోదీ తెలిపారు. విదేశీ కంపెనీలను ఆకర్షించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పెట్టుబడులకు అనుకూలమైన పరిస్థితులను కల్పిస్తోందని ప్రధాని ఈ సందర్భంగా వెల్లడించారు. తద్వారా ప్రపంచ స్థాయి కంపెనీలు భారత్‌లో తమ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇదే



ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ పలు కీలక అంశాల గురించి ప్రస్తావించిన విషయం తెలిసిందే. భారత్‌లో మైనార్టీలను అణచివేస్తున్నారన్న విమర్శలపై ఆయన స్పందిస్తూ.. "వివిధ రకాల వేదికలపై విమర్శకులు(విపక్షాలు) తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వెల్లడిస్తారు. అలాంటప్పుడు ఆరోపణలకు సమాధానం చెప్పి.. వాటిని ఖండించే హక్కు అవతలి పక్షానికి ఉంటుంది" అని మోదీ తెలిపారు.

**రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు**

వచ్చే ఏడాది జనవరి 26న జరగనున్న రిపబ్లిక్ డే వేడుకలకు ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. గణతంత్ర వేడుకలకు ఫ్రాన్స్ నుంచి హాజర వుతున్న ఆరవ అధ్యక్షునిగా మాక్రాన్ నిలవనున్నారు. ఈ ఏడాది ఫ్రాన్స్‌లో జరిగిన బాస్టిల్ డే వేడుకలకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన విషయం తెలిసిందే. గణతంత్ర వేడుకలకు అమెరికా



అధ్యక్షుడు జో బైడెన్‌ను భారత ప్రభుత్వం ఆహ్వానించింది. కానీ ఆయన హాజరుకాలేనని వెల్లడించారు. ఆ తర్వాత రిపబ్లిక్ డే ముఖ్య అతిథిగా ఫ్రెంచ్ అధ్యక్షుడు మాక్రాన్‌ను ఆహ్వానించినట్లు సమాచారం. ఫ్రెంచ్ మాజీ ప్రధాన మంత్రి జాక్వెస్ చిరాక్ 1976, 1998లో రెండుసార్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మాజీ అధ్యక్షులు వాలెరీ గిస్కార్డ్ డి ఎస్టేయింగ్, నికోలస్ సర్కోజీ, ఫ్రాంకోయిస్ హొలాండ్ వరుసగా 1980, 2008, 2016లో ఈ వేడుకలకు హాజరయ్యారు. భారత్‌లో జరిగిన జీ-20 మీటింగ్ కు ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ హాజరయ్యారు. ప్రధాని మోదీతో ప్రత్యేక చర్చలు జరిపారు. మధ్యాహ్న భోజన సమావేశంలోనూ పాల్గొన్నారు. భారత్-ఫ్రాన్స్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంపై పురోగతి దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. గతేడాది గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ ఎల్-సిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవాలకు విదేశీ నేతలను ఆహ్వాని స్తుంది. కోవిడ్-19 మహమ్మారి కారణంగా 2021, 2022లో విదేశీ నేతలను ఆహ్వానించలేదు.

## కుంభకోణాలకు నిలయంగా రైతు భరోసా కేంద్రాలు

### జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



**మంగళగిరి, డిసెంబర్ 22 :** రైతు భరోసా కేంద్రాలను వైసీపీ ప్రభుత్వం కుంభకోణాలకు నిలయంగా మార్చిందని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. మంగళగిరిలోని జన సేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10 వేల రైతు భరోసా కేంద్రాలను నిర్మిం చాలని నిర్ణయించిందన్నారు. వీటి నిర్మాణానికి జాతీయ ఉపాధి హామీ పథకం కింద కేంద్రం నుంచి రూ.2,300 కోట్లు నిధులు తీసుకొచ్చిందన్నారు. కానీ, గడిచిన ఐదేళ్లలో రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలకు కేవలం రూ.156 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని నాదెండ్ల తెలిపారు. చాలా కేంద్రాలను అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారన్నారు. వీటికి ఏడాది నుంచి అద్దెలు కూడా చెల్లించకుండా భవన యజమానులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. కేవలం దళారులకు లబ్ధి చేకూర్చేందుకు మాత్రమే వీటిని ఏర్పాటు చేశారని విమర్శలు గుప్పించారు. తుపానుల సమయంలో రైతులను ఆదుకోవాల్సిన భరోసా కేంద్రాలు చేతులెత్తేయడంతో ఇబ్బందులు పడుతున్నారని మనోహర్ చెప్పారు. ఈ కేంద్రాలలో రైతులకు ఎక్కువ ధరకు ఎరువులు, విత్తనాలు అమ్ముతున్నారని ఆయన ఆరోపించారు.

## కరోనా పట్ల అప్రమత్తంగా ఉండాలి

- సమీక్ష నిర్వహించిన ఏపీ సీఎం జగన్
- గత 24 గంటల్లో దేశంలో 328 కొత్త కేసులు
- ఏపీలోనూ 3 పాజిటివ్ కేసులు
- భారత్ లో కొత్తగా జేఎన్1 వేరియంట్
- అధికారులతో చర్చించిన సీఎం జగన్
- ఇదేమంత ప్రమాదకరం కాదన్న అధికారులు



**తాడేపల్లి, డిసెంబర్ 22 :** దేశంలో మరోసారి కరోనా మహమ్మారి తాలూకు ప్రకంపనలు వినిపిస్తున్నాయి. గడచిన 24 గంటల్లో దేశంలో 328 కొత్త కేసులు నమోదయ్యాయి. ఏపీలోనూ 3 పాజిటివ్ కేసులు గుర్తించారు. దేశంలో ప్రస్తుతం వ్యాప్తిస్తున్న వేరియంట్ జేఎన్1 అని ప్రచారంలో ఉన్న నేపథ్యంలో, ఏపీ సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. దేశంలో మళ్లీ కరోనా ఘంటికలు మోగుతుండడం పట్ల అధికారులతో చర్చించారు. జేఎన్1 కరోనా వేరియంట్ ప్రమాదకరం కాదని, దీనిపై పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు సీఎంకు చెప్పారు. ఈ వేరియంట్ తో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగడంలేదని, ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం లేకుండానే కోలుకుంటున్నారని వారు వివరించారు. జేఎన్1 లో డెల్టా వేరియంట్ లక్షణాలు లేవని అధికారులు స్పష్టం చేశారు. అయితే, జేఎన్1 వేరియంట్ కు వేగంగా వ్యాపించే లక్షణం ఉందని తెలిపారు.

## లోకేష్‌ను అరెస్టు చేసేందుకు అనుమతి ఇవ్వండి

### ఏసీబీ కోర్టులో సీఐడీ మెమో దాఖలు



**విజయవాడ, డిసెంబర్ 22 :** టీడీపీ నేత నారా లోకేష్ వ్యాఖ్యలపై ఏసీబీ కోర్టులో ఏపీ సీఐడీ మెమో దాఖలు చేసింది. లోకేష్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ఆధారాలతో సహా ఏసీబీ కోర్టుకు సీఐడీ అందజేసింది. కాగా యువగళం ముగింపు సందర్భంగా పలు మీడియా ఛానెళ్ల ఇంటర్వ్యూలలో లోకేష్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు స్కిల్ స్కాం కేసు దర్యాప్తును ప్రభావితం చేసేలా వ్యాఖ్యానించారు. చంద్ర బాబుపై తప్పుడు కేసులు బనాయించడంతో పాటు రిమాండ్ విధించడం తప్పని అన్నారు. ఏసీబీ న్యాయమూర్తి దురుద్దేశాలని ఆపాదించే విధంగా లోకేష్ వ్యాఖ్యలున్నాయంటూ సీఐడీ తన మెమోలో పేర్కొంది. స్కిల్ స్కామ్, ఐఆర్ఆర్, ఫైబర్ నెట్ స్కామ్ తదితర కేసులలో అప్పటి సీఎంహోదాలో చంద్రబాబు నిబంధనలు ఉల్లంఘించి అవినీతికి పాల్పడ్డారని.. తమ అభ్యంతరాలని పట్టించుకోలేదని టీడీపీ ప్రభుత్వంలో ఉన్న ఉన్నతాధి కారులు ఇప్పటికే న్యాయమూర్తి ఎదుట 164 సీఆర్‌పీసీ క్రింద వాంగ్మూలం ఇచ్చారు. అయితే ఆ వాంగ్మాలాలు ఇవ్వడాన్ని లోకేష్ తప్పుబడుతూ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. అధికారులు 164 సీఆర్‌పీసీ కింద వాంగ్మూలం ఎలా ఇస్తారని.. రెడ్ బుక్‌లో పేర్లు రికార్డు చేశానని, తమ ప్రభుత్వం వస్తే వారి సంగతి తేలుస్తానంటూ లోకేష్ హెచ్చరించారు. 164 సీఆర్‌పీసీ కింద వాంగ్మూ లం నమోదు చేయడం న్యాయ విచారణ ప్రక్రియలో భాగం కాగా దీన్ని సైతం లోకేష్ తప్పుబట్ట డంపై న్యాయవర్గాలలో విస్మ యం వ్యక్తమవుతోంది. సాక్షుల బెదిరించి కేసు దర్యాప్తుని పక్కదారి పట్టించాలని లోకేష్ ఉద్దేశంగా సీఐడీ మెమోలో పేర్కొంది. గతంలో లోకేష్‌కు జారీ చేసిన 41ఏ నోటీసుల్లో పేర్కొన్న షరతులకు విరుద్ధమని సీఐడీ తెలిపింది.

భద్రతా వైఫల్యం ఘటన..

## అప్పుడు బీజేపీ ఎంపీలు పారిపోయారు

### కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ



**దిల్లీ, డిసెంబర్ 22 :** విపక్ష 'ఇండియా' కూటమి శుక్రవారం దేశ రాజధాని దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడారు. ఈ సందర్భంగా లోక్‌సభలో చోటుచేసుకున్న భద్రతా వైఫల్యంపై ప్రభుత్వాన్ని విమర్శించారు. అలాగే ఆ ఘటన జరిగిన వెంటనే బీజేపీ ఎంపీలు సభ నుంచి పారిపో యారని ఎద్దేవా చేశారు. 'కొందరు యువత పార్ల మెంట్‌లో ప్రవేశించి, పొగ వెదజల్లారు. ఆ వెంటనే సభ నుంచి పలువురు బీజేపీ ఎంపీలు బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనలో భద్రతా వైఫల్యం ప్రధాన అంశం. అదే సమయంలో ఆ యువకులు అలా ఎందుకు నిరసన చేశారనేది మనం గమనిం చాల్సిన మరో అంశం. దేశంలోని నిరుద్యోగమే అందుకు కారణం. ఈ నిరుద్యోగం గురించి మీడియా మాట్లాడదు. కానీ రాహుల్ గాంధీ వీడియో రికార్డు చేస్తున్నారని మాత్రం చర్చిస్తుంది' అని రాహుల్ అసహనం వ్యక్తం చేశారు. ఈ భద్రతా వైఫల్యంపై కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసిన విపక్ష ఎంపీలు సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే. మొత్తం 146 మందిపై వేటుపడింది. దీనిని నిరసిస్తూ.. శుక్రవారం జంతర్‌మంతర్ వద్ద 'ఇండియా' కూటమి ఆందోళన చేపట్టింది. ఈ నిరసనలో పాల్గొన్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. 'మన రాజ్యాంగం ప్రకారం.. ప్రతి ఒక్కరికీ మాట్లాడే హక్కుఉంది. మేం పార్లమెంట్‌లో నోటీసు ఇచ్చినప్పుడు.. మాకు కనీసం ఆ నోటీసు చదవడానికి కూడా అవకాశం ఇవ్వడం లేదు. కేంద్రం విపక్ష ఎంపీలను సస్పెండ్ చేసి, ఏకపక్షంగా బిల్లుల్ని ఆమోదిస్తోంది' అని విమర్శించారు. ఈ పరిస్థితులపై విపక్ష నేతలంతా కలిసి పోరాడాలని ఖర్గే కోరారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఎలాంటి మూల్యాన్ని చెల్లించడానికైనా తాము సిద్ధమని ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ స్పష్టం చేశారు.

## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

**తేదీ : 23 డిసెంబర్ 2023,**

**తిథి : శుద్ధ ఏకాదశి (ఉ.07:16వ.కు), శుద్ధ ద్వాదశి (24తా తె.06:28 వ.కు), నక్షత్రం : భరణి (రా.09:22వ.కు)**

**బ్రహ్మముహూర్తం : తె 05:10 నుండి తె.05:58 వరకు,**

**రాహుకాలం : ఉ.09:31ల నుండి మ.10:53 వరకు,**

**యమగండం : మ.01:38 నుండి మ.03:00**

**వర్జ్యకాలం : ఉ.07:05ల, ఉ.08:53**

## ఈ రోజు నమాజ్ వేళలు

**తేదీ : 23 డిసెంబర్ 2023**

**ఫజర్ : తెల్లవారుజామున గం. 5:25**

**సూర్యోదయం : ఉదయం గం. 6:42**

**జొహర్ : మధ్యాహ్నం గం. 12:15**

**అసర్ : సాయంత్రం గం. 3:25**

**మఘ్రిబ్ : సాయంత్రం గం. 5:48**

**ఇష : రాత్రి గం. 7:06**




జన స్వరం

**విలేకరులు కావలెను**

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు
రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..
అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్
జనస్వరం మీడియా

ఎడిటోరియల్

# ధాన్యం అమ్మకాల్లో దగా

- రైతును నిలువునా ముంచుతున్న ప్రభుత్వం
- తేమ పేరుతో ధరలో భారీ కోత
- నిబంధనలతో వేధిస్తున్న యంత్రాంగం
- ప్రైవేటు వ్యాపారులకు అయినకాడికి అమ్ముకుంటున్న అన్నదాతలు



మిగ్ జాం తుపాను రైతును నిండా ముంచింది. వరి కోతలు మొదలైన సమయంలో తుపాను విరుచుకుపడటంతో వరి రైతు నిండా మునిగాడు. దీనికి ప్రభుత్వ నిర్లక్ష్యం కూడా తోడు కావడంతో వరిసాగు రైతుకు భారీ నష్టం వాటిల్లింది. సాగునీరు ముందుగా విడుదల చేయకపోవడంతో డెల్టా రైతులు నెల రోజులు ఆలస్యంగా నాట్లు వేశారు. దీంతో నవంబరు నాటికే పూర్తి కావాల్సిన వరి కోతలు, డిసెంబరు మొదటి వారానికి కూడా పూర్తి కాలేదు. డిసెంబరు మొదటి వారంలో విరుచుకుపడ్డ మిగ్ జాం తుపానుతో వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. వరి పంట వారం పది రోజులు నీటిలో మునిగిపోవడంతో ధాన్యం మొలకెత్తింది. నూర్పిడి చేసిన రైతులు ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు టార్పాలిన్లకు వేలల్లో ఖర్చు చేయాల్సి వచ్చింది. ఇంత చేసినా ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉందంటూ మద్దతు ధరలో భారీ కోతలు వేయడం శోచనీయం.

**బోనస్ ఇవ్వకపోగా మద్దతు ధరలో కోత**

ప్రపంచ వ్యాప్తంగా బియ్యానికి డిమాండ్ ఏర్పడింది. ధరలు విపరీతంగా పెరగకుండా కేంద్ర ప్రభుత్వం బియ్యం ఎగుమతులు నిషేధించింది. అయితే ధాన్యం పండించిన రైతుకు మాత్రం కనీస మద్దతు ధర దక్కడం లేదు. సాధారణ రకాలకు క్వింటాకు రూ.2183 మద్దతు ధర ఉండగా, కేరళలో అదనంగా క్వింటాకు రూ.780, తమిళనాడులో రూ.75, ఝూర?ండ్ లో రూ.110 బోనస్ గా ఇస్తున్నాయి. ఇక తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ క్వింటాకు అదనంగా రూ.500 బోనస్ ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే రూ.300 ఇస్తామని హామీ ఇచ్చారు. అయితే మన రాష్ట్రంలో మద్దతు ధరలో కూడా 75 కేజీల బస్తాకు రూ.300 కోత పడుతోంది. గోతాలిస్తున్నాం, రవాణా, హమాలీ ఖర్చులు భరిస్తున్నామంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప రైతుకు ప్రయోజనం దక్కడం లేదు. వీటి కోసం ఒక్కో ఎకరాకు అదనంగా రూ.10 వేలు ఇస్తున్నామని వైసీపీ ప్రభుత్వం చెబుతోంది. రైతులకు మాత్రం ధరల రూపంలో బస్తాకు రూ.300 చొప్పున సగటున ఎకరాకు 30 బస్తాల దిగుబడి వచ్చిందని అంచనా వేసినా రూ.9 వేలు నష్టం తప్పడం లేదు.

**తేమ పేరుతో దోపిడీ**

ధాన్యం కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు నిర్దేశించింది. ధాన్యంలో 17 శాతం వరకు తేమ ఉండవచ్చని సూచించింది. ఇప్పుడు ఇక్కడ అదనంగా తేమ ఉన్న ఒక్కో శాతానికి కేజీ ధాన్యం చొప్పున కోత వేస్తున్నారు. నెల రోజుల నుంచి ధాన్యం అమ్మేందుకు రైతులు నానా పాట్లు పడుతున్నారు. రైతుకు సకాలంలో గోతాలు ఇవ్వడం లేదు, లారీలు అందుబాటులో పెట్టడం లేదు. మిల్లర్లు చెబితే మాత్రం వెంటనే రైతుల పేరుతో ట్రక్ షీట్ తయారు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రైతుల వద్ద నుంచే హమాలీ ఛార్జీలు కూడా వసూలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన పొలం వద్ద 19 శాతం తేమ ఉండగా, తీరా మిల్లుకు తీసుకెళితే 22 శాతం తేమ చూపించి 17 శాతంపైన ప్రతి ఒక్క శాతానికి కిలో చొప్పున కోత వేశారు. ఇలా ఒక్కో రైతు బస్తాకు కిలో నుంచి ఐదు కిలోల వరకు నష్టపోతున్నారు. తడిసిన ధాన్యంలో సగటున 25 నుంచి 26 శాతం తేమ నమోదవుతోంది. దీంతో 8 నుంచి 9 కిలోల కోత పడుతోంది. ధాన్యం ఇవ్వకపోతే చెల్లించే మొత్తంలో కోత వేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో 15 శాతం తేమ దాటితే కొనుగోలు చేయడం లేదు. ఈ తేమ కోతలు భరించలేక రైతులు ప్రైవేటు వ్యాపారులకు దక్కిన ధరకు అమ్మేసుకుంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు బస్తా రూ.1200 నుంచి 1300లకే వ్యాపారులకు అమ్ముకోవాల్సి వస్తోంది. కోనసీమ జిల్లాలో అయితే కొందరు రైతులు రూ.1000 కే అమ్ముకోవాల్సి వస్తోంది. అంటే 75 కేజీల బస్తాకు ఏకంగా రూ.600పైగా నష్టపోవాల్సిన దుస్థితి నెలకొంది.

**ప్రభుత్వ వైఫల్యం వల్లే పంట మునక**

నాలుగేళ్ల నుంచి డ్రెయిన్లలో కనీసం గుర్రపు డెక్క కూడా తొలగించలేదు. కోనసీమ జిల్లాలోని ఉప్పలగుప్పంలో గత ఏడాది రైతులు పంటల విరామం ప్రకటించారు. డ్రెయిన్లలో వరద నీరు వెళ్లడం లేదని అందుకే పంటల విరామం ప్రకటించామని రైతులు ప్రకటించారు. రాచకోడు డ్రెయిన్ శుభ్రం చేయిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ఈ ఏడాది వరి సాగు చేసినట్లు రైతులు చెబుతున్నారు. డ్రెయిన్లలో గుర్రపు డెక్క ఏటా తొలగిస్తే వరద నీరు పొలాల నుంచి వెంటనే బయటకు వెళ్లిపోతుంది. నాలుగేళ్లుగా డ్రెయిన్లను నిర్లక్ష్యం చేయడంతో పొలాల్లోని వరద నీటిని బయటకు తోడేందుకు డీజిల్ ఇంజన్లు వాడాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. దీనికి అదనంగా ఎకరాకు రూ.3 వేలు ఖర్చవుతోందని చెబుతున్నారు. ఐ.పోలవరం మండలంలోని పెరుమాళ్లరాజుకోడు డ్రెయిన్ 20 మీటర్ల వెడల్పు ఉంటుంది. తూడుతో నిండిపోవడంతో 2 మీటర్లకు కుంచించుకుపోయింది. దీంతో రెండు మండలాల్లోని పొలాల్లో నీరు బయటకు వెళ్లడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మామిడికుదురు మండలంలోనూ ఇదే దుస్థితి నెలకొంది.

**కృష్ణా డెల్టాలోనూ ఇదే తీరు**

బాపట్ల జిల్లాలోని బాపట్ల, వేమూరు, భట్టిప్రోలు, నిజాంపట్నం, రేపల్లె, కనగాల, గుళ్లపల్లి ప్రాంతాల్లోనూ వరదనీరు నేటికీ పొలాలను వీడటం లేదు. వరి పంట నీట మునిగి మొలకలెత్తుతోంది. బాపట్ల జిల్లాలో వరద నీటిని తీసుకెళ్లే తుంగభద్ర డ్రెయిన్‌కు 50 చోట్ల గండ్లు పడ్డాయి. వీటిని పూడ్చకపోవడంతో వరదనీరు పొలాలపై పడిందని రైతులు చెబుతున్నారు. ఒక్క వేమూరు నియోజకవర్గంలోనే 60 వేల ఎకరాల్లో వరి పంట నీట మునిగింది. వేమూరు మండలంలో వరి పంటను కొందరు కూలీలతో కోత కోయించారు. ఆ సమయంలో మిగ్ జాం తుపాను విరుచుకుపడింది. పంట మొత్తం నీట మునిగింది. పది రోజులైనా నీరు బయటకు వెళ్లకపోవడంతో ధాన్యం మొలకెత్తిపోయింది. కనీసం 1 శాతం కూడా పంట చేతికి అందే పరిస్థితి లేదు.

**సర్కారు నిర్లక్ష్యం రైతుకు శాపం**

వరి రైతులు ధాన్యం అమ్ముకునేందుకు గోతాల కోసం వారాల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. నవంబరు మొదటి వారంలో నూర్పిడి చేసిన రైతుకు నెలాఖరుకు కూడా గోతాలు ఇవ్వకపోవడంతో భారీ నష్టం చవిచూడాల్సి వచ్చింది. ధాన్యం కొనుగోళ్లు చురుగ్గా సాగకపోవడం, గోతాల కొరత, ప్రభుత్వ నిర్లక్ష్యం ఇవన్నీ రైతును నిండా ముంచాయి. రైతులు అడగ్గానే గోతాలు సరఫరా చేసి ధాన్యం కొనుగోలు చేసి ఉంటే నూర్పిడి చేసిన ధాన్యం తడిసేది కాదు. తేమ పేరుతో రైతులను వేధిస్తూ కాలం వెళ్లదీయడంతో నూర్పిడి చేసిన రైతులు కూడా తుపాను భారిన పడ్డారు. ఇక డ్రెయిన్లలో ఏటా తూడు, గుర్రపుడెక్క తొలగించాలి. ఇది ప్రతి సంవత్సరం జరగాల్సిన ప్రక్రియ. కానీ గడచిన నాలుగేళ్లలో డ్రెయిన్లు శుభ్రం చేసేందుకు ప్రభుత్వం నయాపైసా విదల్చ లేదు. దీంతో వరదనీరు పంట పొలాలను వీడటం లేదు. తుపాను పోయి రెండు వారాలవుతున్నా కొన్ని పొలాల్లో ఇంకా వరద నీరు నిలిచే ఉంది. కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పంట నష్టం మరింత పెరిగిందని రైతులు, రైతు సంఘాలు విమర్శిస్తున్నాయి.

## సలహాదారు పదవిని భ్రష్టు పట్టించిన సజ్జల రామకృష్ణ రెడ్డి




**అనంతపురం, డిసెంబర్ 22 :** అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు జయరాంరెడ్డి పత్రికా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సజ్జల రామకృష్ణారెడ్డి మీరు ప్రభుత్వ సలహాదారులు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి కాదని తెలుసుకోండని ఫైర్ అయ్యారు. ప్రభుత్వ సలహాదారుడుగా ఉంటూ ప్రతినెల ప్రజల సొమ్ముని జీతంగా తీసుకుంటూ ప్రతిపక్షాలను విమర్శించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం కాదా? అని విమర్శించారు. యువగళం ముగింపు సభ విజయవంతం కావడంతో వైసిపి మంత్రులు, మాజీ మంత్రులు ఓర్చుకోలేక పిచ్చి ప్రేలేపనలు పేలుతున్నారు. జనసేన టిడిపి పొత్తుని రాష్ట్ర ప్రజలు స్వాగతిస్తున్నారని యువగళం సభ ద్వారా స్పష్టంగా అర్థమవుతుంది. జనసేన నాయకులు కార్యకర్తలు, టిడిపి నాయకులు కార్యకర్తలు యువగలం విజయవంతం చేయడంతోనే రానున్న ఎన్నికల్లో జనసేన టిడిపి ప్రభుత్వం రాష్ట్రంలో స్థాపించబడుతుందని నిర్ధారణ అయిపోయింది. సజ్జల రామకృష్ణారెడ్డి గారు మరియు మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతున్న వైసిపి నాయకులందరికీ సూటిగా ప్రశ్నిస్తున్నాం? పాదయాత్రలో వచ్చే ఎన్నికలలో బ్రాందీ షాపులు లేకుండా చేసి ఎన్నికలకు వస్తాను అని జగన్మోహన్ రెడ్డి గారు చెప్పారు ఇప్పుడు బ్రాందీ షాపులు లేకుండా చేసి ఎన్నికలకు వస్తున్నారా? లేదా? వారం రోజుల్లోనే ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేస్తామన్నారు చేసినారా? ప్రతి సంవత్సరం నిరుద్యోగస్తులకు జాబ్ క్యాలెండర్ ఇస్తామన్నారు ఇచ్చారాఅని అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు పర్మనెంట్ చేస్తామన్నారు చేశారా? ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ కు పెర్మనెంట్ చేస్తామన్నారు చేశారా? అంగన్వాడి అక్క చెల్లెమ్మల సమస్యలు తీర్చారా? ఆశా వర్కర్ల సమస్యలు తీర్చారా అని అన్నారు. అగ్రిగోల్డ్ సమస్య ఏమైంది? రాష్ట్రానికి ఎన్ని ఫ్యాక్టరీలు తెచ్చారు? ఎంత మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించారు? రాష్ట్రంలో ఎన్ని జలవనరుల ప్రాజెక్టులు కంప్లీట్ చేశారా? దాదాపు 8 లక్షల కోట్లు అప్పుచేసి? అభివృద్ధిని పూర్తిగా విస్మరించి? రాష్ట్ర ప్రజలకు జీవనోపాధి లేకుండా అధోగతి పాలు చేసింది వాస్తవం కాదా? నోటికి హద్దు అదుపు లేకుండా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి దమ్ముంటే వచ్చే ఎన్నికలకు రండి? సజ్జల రామకృష్ణారెడ్డి మీకు చేతనైతే పై వాటి అన్నింటికీ సమాధానం చెప్పండి? అంతేకానీ అనవసరంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి ఉచిత సలహాలు ఇవ్వద్దని నీకు సూటిగా తెలియజేస్తున్నామని అన్నారు.

## దిగ్విజయంగా కొనసాగిన జనచైతన్య యాత్ర



**ఒంగోలు, డిసెంబర్ 22 :** నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా జనచైతన్య యాత్ర 68వ రోజు ఒంగోలులోని 24వ డివిజన్ లో పర్యటించి ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ 24వ డివిజన్ లో వివిధ ప్రాంతాల్లో పర్యటించి పలు సమస్యలను గుర్తించడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా సరైన డ్రైనేజీ వ్యవస్థ లేవకపోవడం, ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని, అకారణంగా పెన్షన్లు తొలగించడం వంటివి, ఉపాధి దొరకటం లేదని మా దృష్టి కి వచ్చాయని తెలిపారు. వీటిని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకుని పోయి వారికి న్యాయం జరిగేలాగా చూస్తామని జనసేన నాయకులు స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి నవీన్ పవర్, ఒంగోలు నగర జన సేన పార్టీ సంయుక్త కార్యదర్శులు ఆకుపాటి ఉష,పోకల హనుమంతురావు, 28వ డివిజన్ అధ్య క్షులు కోట సుధీర్, వీర మహిళ మాదాసు సాయి నాయడు, జనసేన నాయకులు గలగల పవన్, రాఘవ చంగళశెట్టి, ఉంగరాల వాసు,సాయి తదితరులు పాల్గొన్నారు.

## కేవీ చలమయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన గునుకుల కిషోర్



**నెల్లూరు, డిసెంబర్ 22 :** నెల్లూరు జిల్లాకు ముందు పొట్టి శ్రీరాములు అని చేర్చి పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అని పెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధించిన మహనీయులు, స్వాతంత్ర సమరయోధులు పొట్టి శ్రీరాములుకి గౌరవం ఇచ్చి జిల్లాని పేరు మార్చారు. కాబట్టి మనం ఆయన కిచ్చే పెద్ద నివాళి అవుతుందని గునుకుల కిషోర్ అన్నారు. శ్రీ రాములు గౌరవాన్ని కీర్తి ప్రతిష్టలను భావితరాలకు బాధ్యతను పరిచయం చేస్తున్న ప్రత్యేక ఆంధ్ర సమరయోధులు పొట్టి శ్రీరాములు సన్నిహితులు కేవీ చలమయ్యని మర్యాదపూర్వకంగా నెల్లూరు సిటీ సంతపేట వారి నివాసంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కలిశారు. ఎంతో వయసు ఉన్నా అంతకుమించి జ్ఞాపకశక్తి కలిగి ఉండి పలువురుని పలకరిస్తూ నెల్లూరు విశేషాలు కనుక్కుంటూ సరదాగా సాగే పెద్దాయనను కలిసి ఆశీర్వాదం తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## వెంకటరమణ ఆధ్వర్యంలో అంగన్వాడీలకు విందు



**రాజంపేట, డిసెంబర్ 22 :** ఐసిడిఎస్ కార్యాలయం వద్ద 11 రోజులుగా తమ డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు రాజంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ వారికి సంఘీభావం ప్రకటించి శుక్రవారం మధ్యాహ్నంవిందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మలిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ, అంగన్వాడీలకు తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే జనసేన పార్టీ ఎప్పుడు అంగన్వాడి కార్యకర్త లకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య, సుంకేసుల చౌడయ్య, కొత్తూరు వీరయ్య ఆచారి, అబ్బి గారి గోపాల్, గోవర్ధన్ ఆచారి, జనసేన వీర మహిళ పోలిశెట్టి రజిత, జడ్డా శిరీష పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన నిలబడటమే జనసేన బాధ్యత



**గంగాధర నెల్లూరు, డిసెంబర్ 22 :** కార్వేటి నగరం మండలం, కార్వేటి నగరం గ్రామపంచాయతీ, కార్వేటినగరం విజయ మాంబా పురంలోని పట్టెం వారి ఇండ్లలో గత వారంలో నిర్వహించిన జనం కోసం జనసేన (భవిష్యత్తు గ్యారెంటీ) కార్యక్రమంలో నిరుపయోగంగా ఉన్న చేతి బోరును అక్కడి గ్రామస్తులు నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ పొన్నకు చూపించారు. ప్రజ ల పక్షాన నిలబడ్డమే జనసేన బాధ్యత అని, ప్రజా సమస్యలను పరిష్కరించడమే జనసేన పార్టీ లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జ్ యుగంధర్ స్థానిక కార్వేటి నగరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ వెంటనే నిరుపయోగంగా ఉన్న చేతి బోరును అందుబాటులోకి తీసుకొచ్చి, గ్రామస్తులకు నీటి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. యుగంధర్ మాట్లాడుతూ మండల పరిషత్ అభివృద్ధి అధికారికి సమస్యలు చెప్పిన వెంటనే, పరిష్కరిస్తామని హామీ ఇచ్చినందుకు జనసైనికులు, గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నరేష్, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తల నిరసనలకు జనసేన మద్దతు



**నెల్లూరు, డిసెంబర్ 22 :** అంగన్వాడి కార్యకర్తలు విధులకు హాజరు కాకపోతే తాళాలు సచివాలయం సిబ్బంది చేత పగలగొట్టి పనులు చేయిస్తున్న జగన్. సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులు కాలవలు కూడా మీరు క్లీన్ చేయాల్సింది ఉంది అని ప్రభుత్వాన్ని హెచ్చరించిన అంగన్వాడి కార్యకర్తలకు మద్దతుగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ జిల్లా ఉపాధ్యక్షుడు బద్దెపూడి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది రోజులుగా న్యాయమైన కోరికలు తీర్చాలంటూ అంగన్వాడీ కార్యకర్తలు నిరసనలు తెలుపుతుంటే నిమ్మకు నీరెట్టినట్లుంది ఉంది ఈ ప్రభుత్వం. అధికారం లోకి రావడం కోసం కల్లబొల్లి మాటలు చెప్పి పక్క రాష్ట్రాల కంటే వెయ్యి రూపాయలు ఎక్కువగా ఇస్తాను అన్న జగన్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా తక్కువ వేతనానికి పనిచేయించుకుంటుంది. పక్క రాష్ట్రాల్లో 14,500 ఉంటే ఇక్కడ 11,000 మాత్రమే ఉంది. పక్క రాష్ట్రంలో అధికారం మారిన ప్రభుత్వం త్వరలో 18000 చేసే ప్రయత్నంలో ఉంటే మన జగనన్న ప్రభుత్వానికి ఉలుకు పలుకు లేదు. ఇంట్లో ఒక చిన్న బిడ్డ, పురిటి తల్లో ,వృద్ధురాలు ఉంటే ఎంత కష్టమో అటువంటిది అంగన్వాడి అక్క చెల్లెలు ఇంటిలోని పనులన్నీ పూర్తి చేసుకొని ఎంతోమంది శిశువులలో కడుపుతో ఉన్న మహిళలకు సేవ చేస్తూఎన్నో ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. గౌరవ వేతనం కాదు కనీసం వేతనం అమల్లోకి రావాలి..గ్రాట్యుటీ విషయంలో ప్రభుత్వం న్యాయంగా వ్యవహరించాలి అంటూ నిరసనలు చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు అండగా జనసేన పార్టీ నిలుస్తుంది అని ఇప్పటికే పవన్ కళ్యాణ్ గారు తెలియపరిచారు. 75 రోజులు ఎక్స్పైరీ డేట్ ఉన్న జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేసి ప్రజా ప్రభుత్వంలో మీ న్యాయమైన కోరికలు తీర్చేందుకు అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తారని తెలిపారు. సిఐటియు నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలతో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు సుదీర్ బద్దిపూడి, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, వర్షన్, హేమచంద్ర యాదవ్, కేశవ్, కార్తీక్, వర తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ వర్కర్స్‌కు చిత్తూరు జనసేన కార్యకర్తలు మద్దతు



**చిత్తూరు, డిసెంబర్ 22 :** నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ఆరణి కవిత రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా పాల్గొన్నారు. చిత్తూరు జిల్లా అంగన్వాడి వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు జనసేన తరఫున మద్దతు ప్రకటించారు. ఆరణి కవిత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనాన్ని 26వేలకు తగ్గకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్లు చేస్తున్నటువంటి నిరవధిక సమ్మె న్యాయమైనదని వారికి ప్రస్తుతం ఇస్తున్న 11 600 రూపాయల గౌరవ వేతనం ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఎటు సరిపోదని వారు కోరినట్టుగా వారికి 26 వేల రూపాయల కనీస వేతనాన్ని ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా అంగన్వాడి ని వర్కర్లకు %ఖీ=యా% యాప్ లాంటి వివిధ రకాలైనటువంటి యాప్లను ఉపయోగించమని చెప్తూ టెక్నికల్ పనులు కూడా వారితో చేయించుకోవడం దారురణమైన చర్య అని చెప్పారు. అంగన్వాడీ వర్కర్లు చేస్తునటువంటి చిన్నపిల్లలకు పోషకాహారం అందించడంలో, గర్భిణీ స్త్రీలకు పోషకాహారం అందించడంలో వారి యొక్క సేవ అభినందనీయమని కొనియాడారు. ఇప్పటి వరకూ నియోజకవర్గంలోని మండల స్థాయి అధికారులు కానీ నియోజకవర్గస్థాయి అధికారులు కానీ స్థానిక ఎమ్మెల్యే గారు గాని వీరు చేస్తున్న సమ్మెను సందర్శించిన పాపాన పోలేదని విమర్శించారు. ప్రభుత్వం వీరు న్యాయబద్ధంగా చేస్తున్నటువంటి సమ్మెకు సానుకూలంగా స్పందించి వెంటనే వారి డిమాండ్లను తీర్చాలని వారికి కనీస వేతనం 26 వేలతో పాటు రిటైర్మెంట్ సదుపాయాలు కూడా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని స్పందించకపోతే జనసేన తెలుగుదేశం తరఫున పెద్ద ఎత్తున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆరణి కవిత గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పుష్ప, దేగల యుగంధర్, నానబాల లోకేష్, ఆవుల రమేష్, యువనాయకులు లోచన్, శ్రీరామ్ కనిష్క, ధీరజ్ దుద్ది, వీరం వినోద్, వీరమహిళలు, ఆరణి అంజలి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుండి కాపాడేది జనసేన, టిడిపి ప్రభుత్వమే

**మదనపల్లి, డిసెంబర్ 22 :** పట్టణంలోని నీరుగట్టు వారి పల్లె టిప్పుసుల్తాన్ కాంప్లెక్స్ వెనుక వీధిలో జనసేన టిడిపి ఉమ్మడి ప్రచారం జరిగింది. మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో జనసేన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, యాసిన్, తొక్కోల శివ అధ్యక్షతన జరిగింది. మొన్న జరిగిన యువకులం సభకి భారీ ఎత్తున ప్రజల స్వచ్ఛందంగా వచ్చారని సభ విజయవంతమైందని హర్షం వ్యక్తం చేశారు. అలాగే లక్షల కోట్ల అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని బయటకు తేవాలంటే కేవలం జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వమే దిక్కని ప్రజల స్వచ్ఛంగా చెప్పడం అనేది గుర్తించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి జనసేన నాయకులు చంద్రశేఖర్, హరి గోవిందు, విశ్వనాథ్, విజయమ్మ, సుకన్య రాణి తదితరులు



పాల్గొన్నారు.

# అంగన్ వాడీ అక్క చెల్లెలు రోడ్డెక్కి రాస్తారోకో

**రేణిగుంట, డిసెంబర్ 22 :** అంగన్ వాడీ అక్క చెల్లెళ్లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి గ్రాడ్యుటి అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా సమ్మె బాట పట్టి 11 రోజుకు చేరింది. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం సర్కిల్ రోడ్డుపై అంగన్ వాడీ అక్క చెల్లెల్లు రోడ్డెక్కి రాస్తారోకోతో నిరసన తెలిపారు. ఈ నిరసన సమ్మెకు మద్దతుగా ఏపీ అంగన్ వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వాణిశ్రీ, ఐఎఫ్టియు జిల్లా నాయకురాలు అరుణమ్మ, సిఐటియు మండల కార్యదర్శి కె. హరినాథ్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఓ, వెంకటరమణ, కెవిపిఎస్ మండల కార్యదర్శి సెల్వరాజ్, వినాయక నగర్ మాజీ వార్డ్ సభ్యురాలు ఈశ్వరమ్మ పాల్గొని అంగన్ వాడీ చేసే పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఏపీ అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వాణిశ్రీ ఈ సమ్మె శిబిరంలో పాల్గొని మాట్లాడుతూ అంగన్ వాడీ లకు కనీస వేతనం 26 వేల తెలంగాణ ప్రభుత్వం కన్నా అదనంగా వేతనాలు పెంచుతామని సీఎం జగన్ ఎన్నికల వాగ్దానం చేసి మాట తప్పడం వలనే రోడ్డు మీదికి వచ్చి సమ్మె చేస్తున్నామని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్లను ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలకు పెంచాలని, హెల్పర్ల ప్రమోషన్లలో నిబంధనలను రూపొందించాలని, ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలు పెంచాలని, సర్వీస్‌లో ఉండి చనిపోయిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం బీమా ఇవ్వాలని, వైయస్సార్ సంపూర్ణ పోషణ మెను చార్జీలు పెంచాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు 2017 టీఏ బిల్లులు ఇతర బకాయిలు, బిల్లుల్ని వెంటనే చెల్లించాలని, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్‌ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతవరకు సమ్మె విరమించేది లేదని, అంగన్ వాడీ కార్యకర్తలను సహనాన్ని పరీక్షించవద్దని ప్రతి మహిళ ఆదిపరాశక్తిగా మారి ప్రభుత్వాన్ని కూల్చుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ప్రాజెక్టు అధ్యక్షురాలు ధనమ్మ, ఐఎఫ్టియు కార్యదర్శి రాధా, సెక్టార్ లీడర్స్ భారతి, అంబికా, పాండు రంగమ్మ, భాగ్య, లక్ష్మీ, విజయ, ప్రభావతి, ధరణి, పార్వతి, రేఖ, అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ మినీ సెంటర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి దృష్టికి వాలంటీర్ల సమస్యలు

**వాలంటీర్ల సంఘం మండల అధ్యక్షుడు పరమేశ్వరరావు**



**చింతపల్లి డిసెంబర్ 22 :** ముఖ్యమంత్రి దృష్టికి వాలంటీర్ల సమస్యలను తీసుకు వెళ్లడం జరిగిందని వాలంటీర్ల సంఘం మండల అధ్యక్షుడు వేములపూడి పరమేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్ము సురేష్, జిల్లా అధ్యక్షులు కొమ్మ రాంబాబు, వాలంటీర్ల సంఘం మండల ఉపాధ్యక్షుడు ఆరడ శ్రీనుతో కలిసి సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 21న చింతపల్లి విచ్చేసిన ఆయనకు వాలంటీర్ల ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ వినతి పత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వాలంటీర్ల వేతనం పెంచాలని, గత ఏడాది వాలంటీర్లకు అందించిన పురస్కారాలు అందని వారికి అందేలా చర్యలు తీసుకోవడం వంటి 15 సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సీఎం జగన్‌కి అందించడం జరిగిందన్నారు. వాలంటీర్ల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి కృషి చేస్తారని ఆశిస్తున్నామని వారన్నారు.

## నన్ను గుర్తించండి సార్

**ఏఎంసీ మాజీ చైర్ పర్సన్ హలియా రాణి**



**చింతపల్లి డిసెంబర్ 22 :** పార్టీ స్థాపించిన నాటి నుంచి పార్టీ విధివిధానాలు, సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తున్నానని, నన్ను పార్టీ నాయకురాలుగా గుర్తించాలని చింతపల్లి ఏఎంసీ మాజీ చైర్ పర్సన్ జల్లి హలియా రాణి అన్నారు. గురువారం చింతపల్లి పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర సీఎం జగన్‌ని కలిసిన ఆమె ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను పార్టీ స్థాపించిన నాటి నుంచి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశానని దీంతో గతంలో తనకు చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్పర్సన్‌గా పనిచేశానని, నేడు తనను స్థానిక నాయకులు గుర్తించడం లేదని ఆమె సీఎం వద్ద గోడు వెళ్ళబోసుకున్నారు.

## కోట్ల రూపాయలు ప్రజాధనం వృధా... గిరిజనులకు ఏమి హామీ ఇవ్వకుండా వెళ్లారు

**యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర పిసిసి డెలిగేట్ సూరిబాబు**



**చింతపల్లి, డిసెంబర్ 22 :** కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేసి గిరిజన ప్రజలకు ఏ హామీ ఇవ్వకుండా సీఎం వెళ్లిపోయారని యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రాష్ట్ర పిసిసి డెలిగేట్ కొర్ర సూరిబాబు అన్నారు. సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా చింతపల్లి వచ్చిన నేపథ్యంలో ఆయన రాక కోసం ప్రజాధనం కోట్ల రూపాయలు ఖర్చయిందన్నారు. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి చింతపల్లి వచ్చిన ఆయన ఈ ప్రాంత వాసులకు ఈ హామీ ఇవ్వకుండా వెళ్లిపోయారన్నారు. కేవలం ట్యాబుల పంపిణీకే కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఇక్కడి వరకు రావడం ఎందుకని, ఈ కార్యక్రమం అక్కడే నిర్వహిస్తే ప్రభుత్వానికి ఖర్చైనా మిగిలేదని ఎద్దేవా చేశారు. బోయవాల్మీకి, బెంతు ఒరియా కులాలను గిరిజన జాబితాలో చేర్చాలని ప్రవేశపెట్టిన తీర్మానం వెనక్కి తీసుకోవడం, మైనింగ్‌పై స్పష్టత, జీవో నెంబర్ త్రీపై రివ్యూ పిటిషన్ మాట్లాడని ఆయన ఇక్కడి వరకు రావడం ఎందుకని అన్నారు. అంత ఖర్చు పెట్టి ఇక్కడి వరకు ఎందుకు వచ్చారో ఆయనకే స్పష్టత లేదనే విషయం ఈ ప్రాంత వాసులకు అర్థం అయిందన్నారు. రానున్న రోజులలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

## ఘనంగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ, సెమీ క్రిస్మస్ వేడుకలు



**చీరాల, డిసెంబర్ 22 :** చీరాల రమేష్ డయాగ్నస్టిక్స్ నందు, నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ, సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా చీరాల డిఎస్పి ప్రసాద్ రావు పాల్గొనగా, డాక్టర్ నోవా, డాక్టర్ నోవా రమా ఏంజెల్‌లు సెమీ క్రిస్మస్ ప్రార్థన నిర్వహించారు. చీరాల డిఎస్పీ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. కుల మతాలకు అతీతంగా, హిందూ, క్రిస్టియన్, ముస్లిం క్యాలెండర్‌ను ఆవిష్కరించడం, గతంలో కూడా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో, రమేష్ ముందుకు వచ్చి, అనేక సేవా కార్యక్రమాలు చేయటం మంచి ఉద్దేశమని, ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా, రక్త పరీక్ష కేంద్రాన్ని నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో రమేష్ ల్యాబ్ సిబ్బంది, ఆనంద్, సుమలత, సౌందర్య, సూర్య, షాజహాన్, జివిఆర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సాధన, ల్యాబ్ మేనేజర్ బోసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు




**వేటపాలెం, డిసెంబర్ 22 :** వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో, నాయనపల్లి ఈస్ట్ పరిషత్తు పాఠశాలలో, శ్రీనివాస రామానుజం జన్మదినాన్ని, గణితశాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత రామానుజం చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు బట్ట మోహన్ రావు సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ, విద్యలో ప్రధానం గణితం కాబట్టి లెక్కలపై శ్రద్ధ వహిస్తూ, నేర్చుకోవాలన్నారు. అదేవిధంగా క్లబ్ సీనియర్ సభ్యులు, వేటపాలెం పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకటసుబ్బారావు మాట్లా డుతూ, గణితంలో రామానుజాచార్యులు గొప్ప అవగాహన కల్పించి, ప్రపంచంలో అతి గొప్ప పేరు పొందారన్నారు. రోటరీ క్లబ్ కార్యదర్శి వెంకట సురేష్ బాబు మాట్లాడుతూ, క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్ట శివప్రసాద్, ఉపాధ్యాయులు మస్తాన్ వలి, కృష్ణ కుమారి, కల్పన, ఉక్కు మనిషి కమిటీ అధ్యక్షులు దుగ్గి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యూ పాయింట్ పనులు వేగవంతం చేయండి

**అరకు పార్లమెంటు సభ్యురాలు మాధవి**



**చింతపల్లి డిసెంబర్ 22 :** బోడ కొండమ్మ తల్లి ఆలయ సమీప మలుపు వద్ద నిర్మాణం చేపడుతున్న వ్యూ పాయింట్ పనులను వేగవంతం చేయాలని అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డెట్టి మాధవి అన్నారు. శుక్రవారం పర్యటక ప్రాంతాన్ని సందర్శించి బోడ కొండమ్మ తల్లి ఆలయ సమీపంలో నిర్మాణం జరుగుతున్న వ్యూ పాయింట్ ప్రాంతాన్ని పరిశీలించి జరుగుతున్న పనులపై గుత్తేదారుడిని అడిగి తెలుసుకుని, పనులు పూర్తి చేయాలని ఆమె గుత్తిదారుడికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లంబసింగి, తాజంగి పరాటక ప్రాంతాలను పర్యటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని, ఈ ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలే కాకుండా ఇతర రాష్ట్రాల పర్యటకులు నర్సీపట్నం, చింతపల్లి ప్రధాన రహదారి లంబసింగి ఘాట్ రోడ్డు మార్గం సందర్శిస్తున్నారని, గుర్తించి ఎంపీ ల్యాండ్స్ సుమారు 50 లక్షల నిధులతో పర్యాటకులకు ఆ సౌకర్యం కలగకుండా వ్యూ పాయింట్ నిర్మాణం చేపట్టి ఈ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాటు చేశామన్నారు. పర్యటకులను ప్రకృతి సోయగం కనువిందు చేసే విధంగా ఈ వ్యూ పాయింట్ నిర్మాణం జరుగుతుందని దీనిని పర్యటికులు సద్వినియం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ వ్యూ పాయింట్ నిర్మాణంతో గిరి యువతి, యువకులకు అన్ని విధాల జీవన ఉపాధి లభిస్తుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ యూనివర్సిటి వాలీబాల్ జట్టుకు ఎంపికైన సెయింట్ ఆన్స్ విద్యార్థులు



**చీరాల, డిసెంబర్ 22 :** చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల విద్యార్థులు ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ టోర్నమెంటు జట్టుకు ఎంపికైనట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు తెలిపారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి విద్యార్థులు, జె.యన్.టి.యు కాకినాడ ఇంటర్ యూనివర్సిటి వాలీబాల్ జట్టుకు ఎంపికైనట్లు, కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ మొయిద వేణుగోపాలరావు తెలిపారు. ఈ నెల 23 నుండి 26వ తేది వరకు, విట్ యూనివర్సిటి బెలగావిలో జరుగనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ పోటీలలో, జె.యన్.టి.యు కాకినాడ తరపున, కళాశాల బి.టెక్ మెకానికల్ ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఆర్. రమణ, జి.వి. ఆర్.తేజా రెడ్డిలు, జె.యన్.టి.యు కాకినాడ ఇంటర్ యూనివర్సిటి వాలీబాల్ జట్టులో పాల్గొంటారని, కళాశాల వ్యాయామ ఉపా ధ్యాయులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందనసభలో, కళాశాల విద్యార్థులు ఆర్.రమణ, జి.వి.ఆర్ తేజా రెడ్డిలు పాల్గొంటున్న జె.యన్.టి.యు కాకి నాడ ఇంటర్ యూనివర్సిటి వాలీబాల్ జట్టు, సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటి వాలీబాల్ పోటీలలో గెలుపొందాలని, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు ఆకాంక్షించారు.

## చట్ట సభల్లో రజకులకు ప్రాధాన్యత కల్పించాలి

**- రజకులను ఎస్సీ జాబితాలో చేర్పించాలి**

**- ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు డిమాండ్**

**పెదకాకాని డిసెంబర్ 22 :** రాష్ట్రంలో బీసీ వర్గంలో అత్యధికంగా ఓట్లు ఉన్న కులాలలో ఒకటేనా రజకులకు చట్టసభల్లో తగిన ప్రాథమిక కల్పించాలని ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు డిమాండ్ చేశారు. శుక్రవారం చినకాకానికి సమీపంలోని జరిగిన రాష్ట్ర రజకుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశం ఉద్దేశించి ఎమ్మెల్సీ రామారావు మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్పించాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న 175 అసెంబ్లీ నియోజకవర్గాలలో రజకులు అత్యధికంగా ఉన్న నియోజవర్గాల్లో మా సామాజివర్గానికి తగిన ప్రాధాన్యం కల్పిస్తూ ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రజకులను ఎస్సీ జాబితా చేర్పించేందుకు టీడీపీ ప్రభుత్వం ఒక నిపుణులు కమిటీ ఏర్పాటు చేసిందని దీనికోసం 42 లక్షల కోట్ల రూపాయలు నిధులు కేటాయించిందని ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో వైసీపీ ప్రభుత్వం ఆ నిధులను వీరికి ఖర్చు చేయకుండా వేరే పథకాలకు కేటాయించడం జరిగిందని రామారావు విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రజకులపై దాడులు, దౌర్జన్యాలు జరిగాయని ఈ సంఘటనలో ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నియోజకవర్గంలో రజకులు 10,000 వేల నుండి 25 వేల వరకు ఓట్లు ఉన్నాయని దీనిని పరిగణలోకి తీసుకుని తగిన ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మెల్సీ దువ్వారపు కోరారు. టీడీపీ రజకులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ జాతీయస్థాయిలో, సాధికారిత కమిటీల రజకులకు పదవులను కేటాయించినట్లు తెలిపారు. రజకుల రక్షణ కోసం ఒక చట్టాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రజకులు ఎదుర్కొంటే వివిధ సమస్యలపై సీట్లపై టీడీపీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని రామారావు వెల్లడించారు. ఈ సమావేశంలో ఆహ్వాన కమిటీ సభ్యులు గడ్డం శ్రీనివాసరావు, నూతక్కి ఏడుకొండలు, ఎస్వి సాంబశివరావులతోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి రజక సంఘం నాయకులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## క్రీస్తు సందేశం ఆచరణీయం

**- చీరాల ఎమ్మెల్యే బలరామ్**



**చీరాల, డిసెంబర్ 22 :** క్రీస్తు సందేశం ఆచరణీయమని, క్రీస్తు బోధనలు అనుసరణీయమని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. చీరాల అంబేద్కర్ భవన్ నందు, జరిగిన సెమీక్రిస్మస్ వేడుకలకు, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి, అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, పట్టణ అధ్యక్షులు కొండ్రు బాబ్జీ, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మెప్మా సీఎంఎం సుబ్రమణ్యం, సిఓలు, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తుబోధనలు అనుసరణీయం

**- చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి**



**చీరాల, డిసెంబర్ 22 :** క్రీస్తు బోధనలు అనుసరణీయమని, చీరాల ఏపీ మోడల్ స్కూల్ నందు జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ప్రపంచమంతా ప్రేమతో, క్రీస్తు బోధనలను అనుసరించాలని తెలియజేశారు. స్టేట్ లెవెల్ కౌశల్ సైన్స్ క్విజ్‌కి, ఎంపికైన విద్యార్థులకు, నగదు పురస్కారం, జ్ఞాపిక, సర్టిఫికెట్లను అందించి అభినందించారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి, విద్యార్థులతో ఆనందాన్ని పంచుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన క్రీస్తు పుట్టుక నాటకం, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. చీరాల విద్యాశాఖాధికారులు సుబ్రహ్మణ్యం, సుధా రాణి, ప్రిన్సిపాల్ జె.సరళ, వైస్‌ప్రిన్సిపాల్ శామ్యూల్ జాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చింతపల్లి పర్యటనలో మన్యప్రాంత ప్రజలకు మొండి చెయ్యి

**- గిరిజన ఎమ్మెల్యేలకు మన్య ప్రాంత సమస్యలు పట్టవా...?**

**- జాబ్ క్యాలెండర్ ప్రకటన ఎక్కడ...?**

**- గిరిజన ప్రజలకు ఒట్టేసి చెప్పండి చింతపల్లి సభలో ముఖ్యమంత్రి ఏ హామీ ఇచ్చారు**

**- గిరిజన ప్రజాప్రతినిధులకు సవాల్.**

**- పాడేరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యదర్శి సీతారాం**



**చింతపల్లి, డిసెంబర్ 22 :** గిరిజన ప్రాంతంలో గిరిజన నిరుద్యోగులకు 100 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే జీవో నెంబర్ 3 రద్దుచేసి గిరిజన నిరుద్యోగ యువతకు ఘోరంగా మోసం చేశారని పాడేరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యదర్శి ఉల్లి సీతారాం అన్నారు. పుట్టినరోజు సందర్భంగా సీఎం జగన్ చింతపల్లికి పర్యటన సందర్భంగా గిరిజన ప్రాంత ప్రజలకు మేలు జరగడంతో పాటు కనీస సౌకర్యాలు కల్పించేందుకు ఎంతో దోహదపడుతుందని ఎదురు చూసిన గిరిజన ప్రజలకు ఘోరంగా మోసం చేశారని ఆయన మండిపడ్డారు. మారుమూల గిరిజన గ్రామాలకు విద్యా, వైద్యం, రవాణా, రహదారి వంటి మౌలిక సదుపాయాల కల్పన కల్పించేందుకు కనీసం గిరిజన ఎమ్మెల్యేలకు అవగాహన లేకపోవడం దుర్మార్గమన్నారు. చింతపల్లి సభలో ముఖ్యమంత్రి వాక్యాలలో ఎక్కడ కూడా గిరిజనులకు ప్రత్యేక నిధులు కానీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ కానీ, జీవో నెంబర్ 3 కోసం కానీ నోరు విప్పకుండా రాజకీయ దురుద్దేశంతోనే మాట్లాడి వెళ్లిపోయారని, అభివృద్ధికి ఆరంభమైతే కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సభతో ఉమ్మడి విశాఖ మన్యంలో నిక్షేత్రమై ఉన్న బాక్సైట్ నిక్షేపాలను తవ్వకు పోయేందుకే ఈ సభ పెట్టినట్లు గా ఉందని స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. గిరిజన ప్రజల్లారా ఇప్పటికైనా వైసీపీ మోసాలను ఒక్కసారి గుర్తుపెట్టుకుని రాబోవు ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులను ఓడించి ఇంటికి పంపించవలసిన బాధ్యత గిరిజన ప్రజలపై ఉందన్నారు. వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకుల్లారా ఒక్కసారి ప్రజల మనుషులకు ఒట్టేసి చెప్పండి గిరిజన ప్రాంతానికి సీఎం జగన్ ఏం చేశారో ఏమి ప్రకటించారో చింతపల్లి సభలో వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకుల్లారా సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న ప్రతి ఒక్కరు తనకు మీ బిడ్డగా ఆశీర్వదించి, గెలిపించండి అని మాయ మాటలు చెప్పి గిరిజన ప్రజలకు మోసగించారని దుయ్యబట్టారు.

# లోకేష్‌పై భారీ కుట్రకు తెర తీసిన జగన్ రెడ్డి

- జగన్ ఆదేశాలతోనే అక్రమంగా లోకేష్‌ని అరెస్ట్ చేయాలని న్యాయస్థానాలకు సిఐడి మెమో సమర్పించారు
- వైసీపీ ప్రభుత్వ తీరును తప్పుపడుతున్న రాష్ట్ర ప్రజలు
- జగన్ ఓటమి భయం పట్టుకుందన్న తిరుపతి టీడీపీ పార్లమెంటు అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్
- అందుకే లోకేష్ బాబుపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఫైర్ అయిన నరసింహా యాదవ్



**రేణిగుంట, డిసెంబర్ 22 :** ఓటమి భయంతోనే సీఎం జగన్ చట్టాలను చుట్టాలుగా మలుచుకుని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు పై తప్పుడు కేసులు బనాయిస్తు, ఆయన్ను ఇబ్బంది పెట్టేందుకు కుయుక్తులు పన్నుతున్నారంటూ తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ ఫైర్ అయ్యారు. ఆయన మాట్లాడుతూ ఈ అంశమే లోకేష్‌పై సీఎం జగన్ భారీ కుట్రకు తెరతీస్తున్నారనే విషయం తమకు అర్థమవుతుందని వ్యాఖ్యానించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ సీఎం జగన్ ఇలాంటి నీతిమాలిన చర్యలకు పూనుకోవడం సబబు కాదని హితోపలికారు. లోకేష్ బాబు విషయంలో సిఐడి అనుసరిస్తున్న విధానాన్ని తప్పుపట్టిన టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహా యాదవ్ స్పందించారు. తమ యువనేత నారా లోకేష్ బాబు ఎక్కడా చట్టాలను ఉల్లంఘించలేదని, న్యాయస్థానం ఆదేశాల మేరకే నడుచుకుంటూ ప్రసంగాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఎర్ర బుక్కు చూపుతూ అధికారులను భయపెడుతున్నారంటూ సీఎం జగన్ ఆదేశాలతో సిఐడి అధికారులు చట్టాలను ఉల్లంఘించడం సరికాదన్నారు. గతంలో న్యాయస్థానాలు మొటికాయలు వేసినా సీఎంకి బుద్ధి రాకపోవడం సిగ్గుచేటన్నారు. ఇకనైనా కక్ష సాధింపు చర్యలు మానుకొని చట్టాలను గౌరవించాలని, న్యాయస్థానాల ఆదేశాలను పాటించాలని నరసింహ యాదవ్ సూచించారు. సీఎం జగన్ చర్యలను చూస్తుంటే ఆయనకు ప్రజాస్వామ్యంపై గౌరవం లేదనే విషయం అర్థమవుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వ పోకడలను రాష్ట్ర ప్రజలు అసహించుకుంటున్నా, సీఎం తన వైఖరిని మార్చుకోకపోవడం శోచనీయమన్నారు. రాజ్యాంగానికి లోబడి, ప్రజాస్వామ్యతంగా నడుచుకుంటున్న టీడీపీని ఇబ్బందులకు గురిచాలని చూస్తే సీఎం జగన్ ప్రజా కోర్టులో కొట్టుకుపోతారని నరసింహ యాదవ్ హెచ్చరించారు.

## మల్లేశ్వరుని హుండీ ఆదాయం రూ.1.77 లక్షలు



**పెదకాకాని, డిసెంబర్ 22 :** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం కానుకల హుండీలు సహాయకమీషనర్, కార్యనిర్వహణాధికారిణి, భావన్నారాయణ స్వామి వారి దేవస్థానం పొన్నూరు వారి పర్యవేక్షణలో ధర్మకర్తలమండలి చైర్మన్, సభ్యుల సమక్షంలో ఉదయం గం.9.00 నుండి హుండీలను తెరచి ఆలయ కళ్యాణ మండపంలో లెక్కించినట్లు ఆలయ సహాయకమిషనర్, కార్యనిర్వహణాధికారి యన్.శ్రీనివారెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైన హుండీల లెక్కింపు కార్యక్రమం సాయంత్రం గం.5.00 గంటల వరకు కొనసాగిందని తెలిపారు. దేవస్థానానికి గడిచిన 56 రోజుల హుండీ ఆదాయం రూ.58,52,786లు నగదు, బంగారం 0.32.500 మి.గ్రాములు, వెండి 599 గ్రాములు, విదేశీ కరెన్సీ 23 అమెరికన్ డాలర్లు, నేపాల్ 15 రూపాయలు, కెనడా 5 డాలర్లు హుండీ ద్వారా ఆదాయం వచ్చిందని దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి యన్. శ్రీనివారెడ్డి, పాలకండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు తెలిపారు. ఈ రోజు హుండీ ఆదాయంతో కలిపి కార్తీకమాసం మొత్తం రూ.కోటి 77 లక్షలు ఆదాయం వచ్చినట్లు దేవస్థాన సహాయకమిషనర్ యన్.శ్రీనివాసరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు తెలిపారు. హుండీ లెక్కింపులో పాలకమండలి సభ్యులు, కారంకి శివనాగేశ్వరమ్మ, గంగవరపు మల్లేశ్వరరావు, గుమ్మళ్ళ వెంకటరావు, మందాళ జ్యోతి, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు సిబ్బంది, సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పెదకాకాని పోలీసు వారు లెక్కింపు ప్రదేశంలో బందోబస్తు పర్యవేక్షించారు.

## విజేతలకు బహుమతులు అందజేత





**రేణిగుంట, డిసెంబర్ 22 :** స్థానిక విమానాశ్రయం సమీపంలోని గురుకుల పాఠశాల నుండి 11 నియోజకవర్గాల పిల్లల భరతనాట్యం, స్పోర్ట్స్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏపీ టేబుల్ రెసిడెన్షియల్ నేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఆఫ్ సొసైటీ గురుకులం పాఠశాలలో క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ట్రాఫీలు అందజేశారు.

## మహాలక్ష్మమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**చీరాల, డిసెంబర్ 22 :** చీరాల - పేరాల ముత్యాలపేట నందు, శ్రీ శ్రీ శ్రీ మహాలక్ష్మమ్మ కమిటీ 41వ వార్షికోత్సవ ఆహ్వానం మేరకు, మహాలక్ష్మ మ్మ అమ్మవారిని, టీడీపీ యువనేత మద్దులూరి గౌరీ అమర్నాథ్, జనసేన పార్టీ నేత రావూరి బాలాజీతో కలిసి దర్శించుకుని, ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. కమిటీ నిర్వాహకులు కందుల విజయ్ కుమార్, వెలగం శ్రీనివాసరావు(వాసు), పులిమి సత్యనారాయణ, చేబ్రోలు కృష్ణ, చేబ్రోలు నారాయణ మూర్తి, ప్రముఖ న్యాయవాది జి. రమేష్ బాబు తదితరులు మర్యాద పూర్వకంగా స్వాగతించి, కమిటీ తరపున చిరు సన్మానం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కౌతరపు జనార్ధనరావు, అడ్డగడ రామయ్య, జ్యోతిమైరామ్, పావులూరి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గోశాల ఆవు మృతి



**అన్నవరం, డిసెంబర్ 22 :** అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానానికి సంబంధించిన గోశాలలో ఒక ఆవు మృతిచెందింది. ఇటీవల కాలంలో వరసగా పలు కారణాలతో ఆవులు, దూడలు మృతి చెందుతున్నాయి. పశువైద్యాధికారికి ఆవులు, దూడలు రోగాలు ఎప్పటిక ప్పుడు తెలియపర్చవలసి ఉన్నా సమాచారం అసలు ఇవ్వనట్లు సమాచారం. ఇటీవల కాలంలో అవులకు తగ్గ ఎండు గ్రాశం వేయకపోవడం ఆకలితో చనిపోతున్నాయా అన్న అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. గోశాల సూపరింటెంట్, ఏఈఓలు గోశాలను సందర్శించిన దాఖలాలు లేకపోవడంతో దినసరి కూలీలు పట్టించుకోవడం మరణాలకు ఓ కారణంగా కనపడుతుంది. అసలు గోశాలలో ఎన్ని ఉన్నాయో అన్నది ఈఓ దృష్టి పెట్టి ఆకస్మికంగా పర్యటిస్తే వాస్తవ విషయాలు అర్థం చేసుకునే వీలుకల్గుతుంది.

## రోగులను పక్కనపెట్టి ఆసుపత్రిలోనే క్రిస్మస్ వేడుకలు

- ప్రభుత్వ ఆస్పత్రిలో అన్యమత ప్రచారం
- వైద్యుల అధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



**గూడెం కొత్త వీధి, డిసెంబర్ 22 :** రోగులకు దేవాలయంగా వున్న ఆస్పత్రిలో అన్యమత ప్రచారం కలకలం రేపుతోంది. రోగులను పక్కన పెట్టి క్రిస్మస్ వేడుకలు ఘనంగా ఆస్పత్రిలోనే నిర్వహించారు. స్వయంగా వైద్యులు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరగడం విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వ సంస్థల్లో మత ప్రచారం నిషేదం అందుకు ఏ మతానికి సంబంధించిన కార్యకలాపాలు నిర్వహించకూడదు. ముఖ్యంగా రోగులు వుండే వైద్యాలయాల్లో వారికి అత్యవసర సేవలు అందించాల్సి ఉంటుంది. ఆలాంటి చోట వేడుకలకు తావుండదు, అయితే గూడెంకొత్తవీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు శుక్రవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఆస్పత్రిలో ప్రత్యేకంగా వేడుకలకు ఏర్పాట్లు చేశారు. వైద్యులు ప్రార్థనలు జరిపి అక్కడే భోజనాలు ఏర్పాటు చేశారు. రోగులను అనుక్షణం చూడాల్సిన వైద్యులు, సిబ్బంది క్రిస్మస్ వేడుకల్లో మునిగిపోవడం విమర్శలకు దారితీసింది. వైద్యులు తీరుతో ఈ ఆస్పత్రి వివాదాలకు కేంద్రమవుతోంది.

## యువగళం ముగింపు సభతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు

**యార్లగడ్డ సుచిత్ర**



**విజయవాడ, డిసెంబర్ 22 :** జిల్లాపార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించిన యువ గళం పాదయాత్రకు జగన్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని అడ్డం కులు సృష్టించిన వెనకడుగు వేయకుండా ముందుకు సాగిందని, పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు నీరాజనాలు పట్టారని, కష్టాలలో ఉన్న ప్రజలకు భరోసా కల్పిస్తూ, యువతకు ధైర్యం చెబుతూ లోకేష్ అనుకున్న గమ్యం చేరుకున్నారన్నారు. పాదయటీ ముగింపు సభకు కూడా జగన్ రెడ్డి ప్రభుత్వం పరిమిషన్ ఇవ్వకుండా ఆటంకాలు సృష్టించి నీచ రాజకీయాలకు తెరలేపింది అన్నారు. అయినా పసువు సైన్యం, మహిళలు ఎక్కడ తగ్గకుండా అనుకున్న దానికంటే రెట్టింపుగా జనసంద్రం పోటెత్తిం దన్నారు. పాదయాత్రలో హామీ ఇచ్చిన వాగ్దానాలను తప్పక నెరవేర్చి బాధ్యత లోకేష్ తీసుకోవడం శుభపరిణామన్నారు. యువగళం ముగింపు సభ కాదని, జనగళంగా మారి సైకో జగన్ రెడ్డిపై యుద్ధం ప్రారంభం అయింది అన్నారు. ఈ సమావేశంలో పెనమలూరు నియోజకవర్గ తెలుగుమహిళ ఆదక్షురాలు మెడసాని రత్నకుమారి పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో బోరు ఏర్పాటు



**నెల్లిమర్ల, డిసెంబర్ 22 :** నెల్లిమర్ల నియోజకవర్గం డెంకాడ మండలంలో అమాకం గ్రామంలో అధికంగా నీటి సమస్య అలాగే ఆ గ్రామంలోని నూతనంగా నిర్మించబోతున్న శ్రీ శ్రీ అభయాంజ నేయ స్వామి గుడి దగ్గర నీటి వల్ల చాలా ఇబ్బందిగా పడుతున్నారు. ఆ గ్రామ ప్రజలు ప్రస్తుత ప్రభుత్వ పాలకులు నాయకులు సంప్రదించి వారి కష్టం తెలియజేయగా, వారి నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో ఆ గ్రామ ప్రజలు నెలిమర్ల జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీపతి లోకం మాధవికి వారి కష్టాన్ని తెలియజేశారు. విషయం విన్న లోకం మాధవి మానవతా దృక్పథంతో స్పందించి ప్రజ లు తాగునీరు లేకుండా ఇబ్బంది పడగొడదని, వారి దాహం తీర్చడం కొరకు తన సొంత నిధుల నుంచి సుమారు లక్ష రూపాయలు ఖర్చు చేసి బోరు వేయించారు. ఈ బోరు వల్ల చుట్టు పక్కల ప్రజలకు నీటి కొరత లేకుండా ఉంటుందని ప్రజలు తెలిపారు. జనసెన పార్టీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ తుమ్మి లక్ష్మి రాజ్, సీనియర్ నాయకులు తోట్టడి సూర్య ప్రకాష్, గుడివాడ జమ్మి రాజు, గుడివాడ శేఖర్, కోరాడ అప్పారావు, అట్టడ ప్రమీల, కొన శివ, పండ్రంకి మహేష్, పిల్లా నాని, అమకాం గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## రాజంపేట ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో అతికారి దినేష్



**రాజంపేట, డిసెంబర్ 22 :** కాపు సంక్షేమ సేన వ్యవస్థాపకులు చేగొండి హరిరామ జోగయ్య జన సేన పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థుల ఆశావాహుల లిస్ట్ ను విడుదల చేసారు. రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా రాజంపేట జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్ పేరు జనసేన పార్టీ తరుపున పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న రాజంపేట నియోజకవర్గ జనసైనికులు హర్షం వ్యక్తం చేసారు. ఉన్నత విద్య చదువుకొని, చిన్న వయసులోనే రాజకీయాల్లో రాణిస్తున్న అతి కారి దినేష్ వైసీపీ పార్టీని ధీటుగా ఎదుర్కోగలరని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. తనకు కుటుంబ రాజకీయ నేపథ్యం కలిగి ఉండటం, నియోజకవర్గ సమస్యల మీద పట్టు, వాటికి పరిష్కార దిశగా ఆలోచించే తత్వం ఉన్న నాయకుడని చర్చిస్తున్నారు. జనసేన అధిష్ఠానం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే సునాయాసంగా గెలుస్తారని జనసైనికులు అంచనా వేస్తున్నారు.

## అంగన్వాడి వర్కర్స్ రోడ్డున పడి బిక్షాటన



**పిఠాపురం, డిసెంబర్ 22 :** అంగన్వాడి వర్కర్స్ రోడ్డున పడి బిక్షాటన చేసే స్థితికి వచ్చినా పట్టించు కోని ప్రభుత్వం అని పిఠాపురం జనసేన నాయకులు అన్నారు. జీతాలు పెంచే వరకు వెనక్కి తగ్గేదే లేదంటున్న అంగన్వాడి వర్కర్స్‌కు మద్దతు తెలిపారు. ఎక్కడ కష్టం ఉన్న ముందు ఒడేది జనసేన పార్టీ అని అన్నారు. టౌన్ బైపాస్ రోడ్డులో అంగన్వాడి వర్కర్స్ షాపులు స్థానిక ప్రజలు వద్ద భిక్షాటన చేస్తున్నారు. ఆడపడుచులు బిక్షాటన చేస్తుంటే చూసి చలించిపోయిన పి. ఎస్. ఎన్.మూర్తి ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. పవన్ కళ్యాణ్ మీ ఇంట్లో అన్నయ్య లాగా ఎప్పుడు తోడుంటారని వారికి భరోసా కల్పించారు.

## రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి**



**చీరాల, డిసెంబర్ 22 :** రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా, రైతుల శ్రేయస్సే ధ్యేయంగా, వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వ చేయూతను రైతు లందరూ సద్వినియోగం చేసు కోవాలని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. మిచౌంగ్ తుఫాన్ కారణంగా, దెబ్బతిన్న పంటలకు 80శాతం సబ్సిడీ కింద, రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న మినుముల విత్తనాలను, చీరాల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామ్ మాట్లాడుతూ, తుఫాను వల్ల పంట నష్టపోయిన రైతులు, అధైర్య పడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అండగా ఉండి, ఆదుకుంటుందని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైసిపి చీరాల మండల పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, వేటపాలెం ఆర్.బి.కె.చైర్మన్ పల్లప్రోలు శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షులు బోయిన కేశవులు, జేసీఎస్ మండల ఇంచార్జీ బుర్ల సాంబశివరావు, బుర్ల మురళికృష్ణ, గవిని నారాయణ, పర్వతనేని శ్రీనివాసరావు, షేక్ మస్తాన్, బక్కా శివనాగుల రెడ్డి, చావలి వాసు, కోటి రవి, తేళ్ల మోషే, దుడ్డు మార్క్, సజ్జా చంద్ర, బండారు జ్వాల, వల్లు శ్రీ హరి, జంగిలి రామారావు, దేవ ర పల్లి అబ్రహం, బక్కా శ్రీనివాస రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అబ్దుల్ సత్తార్, ఏ.డి.ఏ. ఎఫ్రాయిమ్, ఏ.ఓ.సుమతి, ఏ.ఇ.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



**వేటపాలెం, డిసెంబర్ 22 :** మండలంలోని అక్కాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 8వ తరగతి చదువుచున్న 22 మంది విద్యార్థులకు, జగనన్న విద్యా కానుకలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరుచేసిన ట్యాబ్‌లను, ప్రధానోపాధ్యాయులు భవనం బద్రి రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం.బద్రిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు టాబ్‌లను కేవలం పాఠ్యాంశాలకు మాత్రమే వాడాలని, గత విద్యా సంవత్సరం నుండి, రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ విద్యను అభివృద్ధి చేయాలని, కోట్లాది రూపాయల విలువగల ట్యాబ్‌లను, ఉచితంగా అందజేస్తున్నారని, తల్లిదండ్రులు, సంరక్షకులు కూడా బాధ్యతగా, సూచనలు పాటించాలని, ట్యాబ్ వెనుకవైపు గల బార్ కోడ్ సీరియల్ నెంబరు స్టిక్కర్ను, ఎట్టి పరిస్థితులలో తొలగించరాదని, ట్యాబ్ కేవలం విద్యార్థుల కొరకు, ప్రభుత్వం బైజూస్ యాప్ ద్వారా, పాఠాలను సులభంగా అర్థం చేసుకోవడం, నేర్చుకొనే కొరకు మాత్రమే ఇవ్వడం జరిగిందని, రెగ్యులర్‌గా వినియోగించే స్మార్ట్ ఫోన్ల మాదిరిగా, యూట్యూబ్, వాట్సాప్, ఫేస్బుక్ వంటి విద్యేతర మాధ్యమాలను చూడటానికి ఉద్దేశించింది కాదని, ఈ ట్యాబ్‌ను ఇతర సమాచారం కోసం వినియోగిస్తే, విద్యార్థుల చైల్డ్ ఐడి ద్వారా తెలిసిపోతుందని, ట్యాబ్‌ను 10వ తరగతి వరకు వినియోగించుకోవాలని, ఎటువంటి డ్యామేజ్ కాకుండా, చాలా జాగ్రత్తగా భద్రపరచుకొనే విధంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు జాగ్రత్త తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, జయరావు, శ్రీనివాసరెడ్డి, అనూరాధ, అంజమ్మ, బాల సుబ్రమణ్యం, కరీమున్నిసా బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్లాహ్ ఆశీస్సులతో.. మళ్లీ కాబోయే ఎమ్మెల్యే మదన్నే

**వైసీపీ ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్**



**రేణిగుంట, డిసెంబర్ 22 :** ఆ అల్లాహ్ ఆశీస్సులతో శ్రీకాళహస్తి నియోజకవర్గానికి మళ్లీ కాబోయే ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అని రేణిగుంట వైసీపీ ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్ అన్నారు. రేణిగుంట గురుకుల పాఠశాలలో శుక్రవారం భరత నాట్యం, స్పోర్ట్స్ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ను అబ్దుల్ ఖదీర్ శాలువా లతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్ ఖదీర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియో జకవర్గంలో ప్రతి పేదవాడి ఓటు ఈసారి కూడా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికే అని, ప్రతి పేదవాడి గుండెచప్పుడు తెలిసిన ఒకే ఒక వ్యక్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అని, ముస్లింల పక్షపాతి ఎమ్మెల్యే మదన్న అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రస్థాయిలో కని విని ఎరుగని రీతిలో అఖండ మెజారిటీతో మా ఎమ్మెల్యే మదన్నను గెలిపించి తీరుతామన్నారు.

## ఘనంగా రామానుజం జయంతి



**రేణిగుంట, డిసెంబర్ 22 :** ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గురువారం పట్టణంలోని రెయిన్బో స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. రెయిన్బో గ్రూప్ ఆఫ్ అధినేత అత్తా ఉల్లా ఖాన్ రామానుజం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రామానుజం గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. గణిత శాస్త్రంకు సంబంధించిన గణిత నమూనాలతో కూడిన ప్రదర్శనలో విద్యార్థులు చేసిన వివిధ రకాల గణిత నమూనాలు వాస్తవ సంఖ్యలు, అంతర కోణాలు, మేజిక్ చార్ట్, వేళ్ళతో త్రికోణమితి నిష్పతిని కనుగొనుట వంటి నమూనాలు అందరినీ ఆకర్షించాయి. ఈ ప్రదర్శనలో విద్యార్థులు గణితం గొప్పతనం, ఉపయోగాలను గణితం ప్రాధాన్యత విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే తయారు చేసి ప్రదర్శించారు. కూడికలు, తీసివేతలు సులభంగా అర్థమయ్యే రీతిలో చిన్న నాటిక ద్వారా వివరించారు. ఈ సందర్బంగా కరెస్పాండంట్ అత్తా ఉల్లా ఖాన్ మాట్లాడుతూ ప్రపంచ గణిత శాస్త్ర చరిత్రలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనుడు శ్రీనివాస రామానుజన్ అని కీర్తించారు. ప్రతి విద్యార్థి చిన్నప్పటి నుంచే గణితంపై ఆసక్తి కలిగి ఉండాలని, విద్యార్థి దశ నుంచే గణితంపై దృష్టి సారించి బాలమేధావులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర, గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.

Owned by : Sake Naresh (Chairman) - 9642067900, Managed by : Jammu Sai Kalyan (Managing Director) - 7013030690, Mahendra (Sub editor) - 9866140211 REGD NO : APTEL 16144, Mail Id : janaswaramnews@gmail.com Dr.no : 9-35-4A, Illipilli Narasimha Rao Street, Opp KBN College, Kothapeta, Vijayawada - 520001.